## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఆసిఫ్‌అలీ



ముఖ్యమంత్రిని కలిసిన ఆసిఫ్‌అలీ

**ఆమనగల్లు, మార్చి07, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని గురువారం రేవంత్‌రెడ్డి మిత్రమండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్‌అలీ మార్యదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎం నివాసంలో కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల స్కీం అమలు తీరుతో పేదలకు వరంలా మారాయని ఆసీఫ్‌అలీ తన మనోగ తాన్ని సీఎం ముందు వ్యక్త పరిచారు. రేవంత్‌రెడ్డి మిత్రమం డలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను ఈసంద ర్భంగా అలీ గుర్తు చేయగా, ముఖ్యమంత్రి కొనియా డారు.






## కారు,కాంగ్రెస్ కుట్రలను చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు తిప్పికొట్టాలి

### చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మహేశ్వరం,మార్చి 7 ప్రభాతవార్త :** కారు,కాంగ్రెస్ కుట్రలను చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు తిప్పికొట్టాలని చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియో జకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుండి గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న పట్నం,పట్లోళ్ల కుటుం బాలను ఈ ప్రాంతం నుండి తరిమికొట్టాలన్నారు. ఇరు కుటుంబాలు వేరువేరు పార్టీలలో ఉంటూ వాళ్ల స్వలాభం కోసం ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని తెలిపారు. మోడీ కలలు కంటున్న 2047లో వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్కరూ కూడా కమలం గుర్తు మీద ఓటువేసి చేవెళ్ల పార్లమెంట్ సీటును ప్రధాని మోడికి కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరా ములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి,పలు డివిజన్ అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇంచార్జీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

## పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ రాజకీయ నాయకులకు సూచన

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 7 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లాలో పోలింగన కేంద్రాల్లో 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే వారికి సంబంధించి సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు గుర్తించడం జరుగుతుందని అన్ని పార్టీల వారికి వివరించారు. ప్రతిపాదించిన సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల లొకేషన్ల మార్పు వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ పోలింగ్ కేంద్రాల పై ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు. ఎటువంటి మార్పులు లేని పోలింగన కేంద్రాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 7 ప్రభాతవార్త :** జిల్లాలోని చెరువుల, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక కందుకూర్ డివిజన్ పరిధిలోని చెరువులు, ప్రభుత్వ భూములపై ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అదికారులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని కందుకూరు డివిజ న్‌లోని చెరువులు కబ్జాలకు గురికాకుండా ఎఫ్.టి.ఐలను,బఫర్‌లను గుర్తించాలని తెలిపారు.అక్రమణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అవసరమైతే పోలీసు వారి సహకారం తీసుకోవాలని వెల్లడించారు.ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మనపైనే ఉందని తెలిపారు. చెరువులను జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తిస్తూ రాతి కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురి కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలకు గురి కాకుండా కాపాడగలమని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డీవో సురజ్ కుమార్, తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా సర్వేల్యాండ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## 9న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లకోయకు రాక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7, ప్రభాతవార్త**

ఈ నెల 9వ తేదీన కండ్లకోయ గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్నందున ఏర్పాట్లపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. గురువారం మేడ్చల్ జిల్లా గుండ్లపోంచల్లి మున్సిపాల్టీ పరిధిలోని కండ్లకోయను ఆయన సందర్శించి సిఎం రాక సందర్భంగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సిఎం రేవంత్‌రెడ్డి స్వయం సహాయ సంఘాల (డ్వాక్రా) మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున పకడ్బంధీగ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్‌కమిషనర్, డిఆర్‌డిఓ పిడి, మెప్మా, ఆర్‌అండ్‌బి, ఫైర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ, టిఎస్‌ఎస్‌పిడిసి ఎల్,డిఎస్‌ఓ, హార్టికల్చర్, ట్రాఫిక్ పోలీస్, జలమండలి, సమాచార పలు శాఖల అధికారులతో కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్షించారు. జెడ్‌పిసిఈ ఒ.దిలీప్‌కుమార్, డిఆర్‌డిఓ సాంబశివరావు, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌ముర్తి, మెప్మా అనిల్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి పాల్గొన్నారు.

# కీసరగుట్ట మహాశివరాత్రికి సర్వ సిద్ధం

- బ్రహ్మోత్సవాలకు 1700 మంది పారిశుధ్య సిబ్బంది
- విఐపి దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే ..
- 80 వేల స్వామి వారి లడ్డు తయారు సిద్ధం
- 120 మంది వైద్య సిబ్బంది 1800 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : చైర్మన్ నాగలింగం శర్మ



కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం

కీసర,మార్చి7,ప్రభాతవార్తః తెలంగాణాలోనే సుప్రసిద్ద శైవక్షేత్రమైన శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, కార్యనిర్వహణాధికారి నరేందర్‌లు సర్వ సిద్దం చేశారు. ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమైన బ్రహ్మోత్స వాలు 11వ తేదీ వరకు జరుగనున్నాయి.బ్రహ్మోత్స వాల సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుండి, వివిధ జిల్లాల నుండి భక్తులు సుమారు 5 లక్షల మంది దర్శించుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కీసరగుట్ట ఆలయం విద్యుత్ దీపాలతో ముస్తాబైంది.స్వామివారిని దర్శించుకు నేందుకు నాలుగు లైన్ల క్యూలైన్ల విధానాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండ తగులకుండా క్యూలైన్,ఆలయ గోపురం ఎదురుగా చలువ పందిళ్లు వేశారు. జాతరలో పంచాయతీ, జీహెచ్‌ఎంసి పారిశుద్ధ్య సిబ్బంది మూడు షిఫ్టులుగా 24 గంటల పాటు మొత్తం 1700 మంది విధులు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామివారి విఐపి దర్శనం,అభిషేకం,కళ్యాణం తదితర సేవల కోసం టిక్కెట్లను ఆన్‌లైన్ అందుబాటులో ఉంచారు.భక్తులకు స్వామి వారి లడ్డు 80 వేలు తయారుచేసి సిద్దంగా ఉంచారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 120 మంది వైద్య సిబ్బంది భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందించనున్నారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం 10 అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశారు.అత్యవసర సమయంలో వినియోగించేందుకు నాలుగు జనరేటర్లు,250 ఎమర్జేన్సీ లైట్లు అందుబాటులో ఉంచారు.ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో 14 ప్రాంతాలలో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు.ఆర్‌టిసి వారు జంట నగరాలలోని వివిద ప్రాంతాల నుండి భక్తుల రద్దీ మేరకు 300 బస్సులను నడుపనున్నారు.

### 18 వందల మంది పోలీసులతో బందోబస్తు

కీసరగుట్ట మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుండి 1800 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు సిఐ వెంకటయ్య తెలిపారు. ఇప్పటికే ఉన్న 56 సీసీ కెమెరాలతో పాటు మరో 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పోలీసులు గట్టీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం

కీసరగుట్ట మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు. భక్తుల కోసం దాతల సహాయంతో క్యూలైన్లలో మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. క్యూలైన్లలో ఉండే భక్తులకు వీలైనంత త్వరలో దర్శనం కలిగించేందుకు దృష్టి సారిస్తున్నామన్నారు. భక్తుల కోసం ప్రసాదాలు, మంచినీరు, మురగుదొడ్లు, క్యూలైన్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు.



భక్తుల కోసం వేసిన చలువ పందిళ్లు



స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోరకు నాలుగు క్యూలైన్లు

# పోలీస్ నిఘాలో బ్రహ్మోత్సవాలు..

### స్వామి వారిని దర్శించుకున్న సీపీ తరుణ్ జోషి,డీసీపీ సునితారెడ్డి

### అంవాఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 7 ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్ జోషి గురువారం రాత్రి మహేశ్వరం శివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా స్వామివారి ఆలయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంలో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహా శివరాత్రి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి బారీ ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతారని, భక్తులకు స్థానికంగా ఆలయ పరిసరా ప్రాంతాల్లో తగిన సహాయ సహకారాలు అందించడంలో పోలీసులు కీలకంగా వ్యవహారించాలన్నారు. దూరపు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పార్కింగ్‌తో పాటు ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడానికి క్యూపద్దతిలో వెళ్లేవారికి పోలీసులు సహారించాలన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్దులు, పసిపిల్లలు కూడా ఆలయానికి వస్తారని వారికి క్యూలైన్‌లో ఉన్నటువంటి వారికి పోలీస్ శాఖ తరుపున ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సహాకరించాలన్నారు. తమ శాఖ పరిధీలోని విషయాలను కూడా ఎప్పటికప్పుడు సంబంధిత పోలీస్ అధికారులతో భాగస్వాములై వాటిని కూడా పరిష్కరించడానికి సహాకరించాలన్నారు. మహ శివరాత్రి బ్రహ్మోత్స వాలు ఐదురోజులు కొనసానున్నందున ఆలయ పరిసరాల్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, పోలీసులు రాత్రింభవళ్లు అనకుండా శాంతిభద్రతల పరిరక్షణలో చురుకుగా వ్యవహారించాలని సీపీ తరుణ్ జోషి సూచించారు. విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన శాఖాపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.బ్రహ్మోత్స వాల్లో షిఫ్టల వారీగా విధులు నిర్వహించే పోలీసులు సకాలంలో రావాలని సూచించారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు పార్కింగ్,తదితర మౌలిక వసతుల విషయంలో సైతం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీసులతో పాటు బ్రహ్మోత్స వాల్లో ఎక్కడ ఎలాంటి దొంగతనాలు జరకుండా, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఎస్‌ఓటి ఇతర నిఘా విభాగాలకు చెందిన పోలీసులు పహారా ఉంటారని,సివిల్‌లో విధులు నిర్వహించే పోలీసులు కూడా భక్తులకు చేయూతనివ్వాలన్నారు. దూరపు ప్రాంతాల నుంచి భక్తుల పట్ల ఆప్యాయతతో వారికి సహాయం అందించేవారీగా ఉండాలన్నారు. మహిళలు,పిల్లలకు ఇబ్బంది కలిగించే అపరిచిత వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి, ఏసీపీ లక్ష్మికాంత్‌రెడ్డి,సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రవీందర్‌రెడ్డి,వివిధ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. గురువారం మద్యాహ్నం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగ జరిగాయి. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళా అధికారులు, మహిళా ప్రజాప్రతినిధులు, కొందరు జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, వివిధ రంగాల మహిళలు పాల్గొన్నారు. దీనిలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలను చైతన్యం చేయటానికి, అన్ని రంగాలలో రాణించేందుకు ప్రోత్సహించటానికి కృషి జరుగుతుందన్నారు. మహిళలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యంపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు.ఉత్తమ ప్రతిభను, ఆటలపోటీలలోనూ రాణించిన మహిళా ఉద్యోగులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిడబ్ల్యుసి సభ్యులు, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, మహిళా ఉద్యోగులు, మేడ్చల్ జిల్లా పరిషత్ 5వ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శైలజ, శామీర్‌పేట జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, టిఎస్‌సిపిసిఆర్ సభ్యులు రాగజ్యోతి, దమ్మాయి గూడ మున్సిపల్ చైర్మన్‌పర్సన్ ప్రణీత, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎల్.సరిత, ఎంపిపిలు పాల్గొన్నారు. ముందుగా మహిళా దినోత్సవ సంతకాల సేకరణను జిల్లా అధికారి కృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా మహిళా,శిశుసంక్షేమ అధికారికృష్ణారెడ్డి,పాల్గొన్న డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, మహిళా ప్రజాప్రతినిధులు






యాగశాలలో పూజలు చేస్తున్న వేద పండితులు

## ఘనంగా రామలింగేశ్వరునికి రుద్రస్వాహకార హోమం

**కీసర,మార్చి7,ప్రభాతవార్తః** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ,వేద పండితులు కలిసి ఘనంగా రుద్రసాహకార హో మాన్ని నిర్వహించారు.స్వామివారికి సాయంత్రం 4 గంటలకు బిల్వార్చన, రాత్రి 7 గంటలకు ప్రదోహకాల పూజ,హరతి,మంత్రపుష్పం, పరాకస్తవం,తీర్ధ ప్రసాద వినియోగం,రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారు కీసర గ్రామం నుండి కీసరగుట్టకు విచ్చేయుట,రాత్రి 9.30 నిమిషాలకు శ్రవణ నక్షత్రయుక్త తుల లగ్నమందు శ్రీ భవానీ శివదుర్గ సమేత రామలింగేశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాదికారి నరేందర్,ఫౌండర్ ట్రస్టీలు నారాయణశర్మ,రమేష్‌శర్మ,ఉమాపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయంలో నేటి పూజా కార్యక్రమాలు

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 4 గంటలకు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,సామూహిక అభిషేకములు (కళ్యాణ మండపంలో) ఉదయం 9 గంటలకు రుద్రస్వాహకార హోమం, రాత్రి 8 గంటలకు నందివాహన సేవ,10 గంటలకు భజనలు,12 గంటలకు శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి సంతతధారాభిషేకం (లింగోద్భవ కాలంలో) తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయి.

### ఘనంగా పోచమ్మ అంగడి

మహశివరాత్రి బ్రహ్మోత్సవాల పర్వదినం సందర్భంగా గురువారం కీసరలోని పోచమ్మ ఆలయానికి భక్తులు భారులు తీరారు.నగరంలోని అమ్ముగూడ,బాలాజీనగర్,జవహర్‌నగర్.అల్వాల్,లాల్‌దర్వాజ,యాప్రాల్ నుండి తమిళులు అధిక సంఖ్యలో వచ్చి పోచమ్మ ఆలయం వద్ద ఆమ మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి సంవత్సరం మహశివరాత్రికి ముందు రోజు తమిళులు ఇక్కడికి వచ్చి తమ మొక్కులను తీర్చుకుని కీసరగుట్టకు బయలుదేరి వెళ్లి శివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే ఉండటం గత కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తుంది.



రామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు

## ఘనంగా ప్రారంభమైన శ్రీ కాశీవిశ్వనాథస్వామి బ్రహ్మోత్సవాలు

**కడ్తాల్,మార్చి 07 ప్రభాతవార్త :** మండలంలోని మైసిగండి గ్రామంలో రుగ్వేద కాలంనాటి గంగగుళ్లుగా పిలువడే ఆలయాలే శ్రీ శివాలయ రామాలయ ఆలయాలు. ప్రతి ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయాల్లోని శ్రీ కాశీవిశ్వనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఛైర్మన్ శిరోలి పంతునాయక్, ఆలయ ఈఓ స్నేహలతల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. మొదటిరోజు బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఆర్‌పి భాస్కర్, ఆలయ అర్చకులు మదరాం యాదగిరి, మురళీధర్‌శర్మ, భానుప్రకాష్, ఆలయ ఉద్యోగులు చంద్రయ్య, నాగేందర్, అమూల్య, సంతు, వెంకటరమణ, రామ్, కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి

**కడ్తాల్,మార్చి 07 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పుస్కరించుకుని జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యయని మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి (ఎల్ఎన్ రెడ్డి) తెలిపారు. గురువారం ఆలయ కమిటి అధ్యక్షుడు చాట్ల సర్వేశ్వర్, గౌరవాధ్యక్షుడు రమేష్ అయ్యతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి జరిగే శివపార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తయ్యా యని తెలిపారు. శివరాత్రి పర్వదినాన ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుంటారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దేవాలయ పరిసరా లలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు పకడ్బందీగా చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం, నవగ్రహాల ప్రతిష్ట త్వరలోనే పూర్తి చేయబడతాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి నేతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**శంకర్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త:** ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరిని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో వారికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం నాడు శంకర్‌పల్లికి వెళుతున్నామని చెప్పి జంపుల చెన్నయ్య, అతని స్నేహితుడు సయ్యద్ మహమ్మద్‌లు బయలుదేరి వెళ్లారు. ఉదయం 9.30 గంటల సమయంలో బైక్‌పై బయలుదేరి వెళుతున్న ఇద్దరిని వెనుక నుంచి కారు అతివేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రీమియర్ హాస్పిటల్‌కి తరలించారు. ఈ విషయం పోలీసులు చెన్నయ్య భార్య జంపుల మంజులకు మధ్యాహ్నం 12 గంటలకు సమాచారం ఇవ్వడంతో ఆమె హాస్పిటల్‌కు వచ్చి తన భర్తను చూసి జరిగిన సంఘటన గురించి తెలుసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. జంపుల చెన్నయ్య స్నేహితుడు సయ్యద్ మహమ్మద్ ద్విచక్ర వాహనం నడుపుతుండగా వెనకాల చెన్నయ్య కూర్చున్నాడు. సరిగ్గా కొల్లూరు గేటు దాటిన తర్వాత మైసమ్మ గుడికి వెళ్లే దారి దగ్గర యు టర్నింగ్ దగ్గర మహ్మద్ బైక్ మలుపు తిప్పుతుండగా వెనుక నుంచి శంకర్‌పల్లి నుంచి నార్సింగ్ వైపు వెళ్లే కారు అతివేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఒబేదుల్లా కొత్వాల్‌ని సన్మానించిన మాజీ సర్పంచ్



ఒబేదుల్లా కొత్వాల్‌ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్

**కొత్తూర్, మార్చి 7, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మెన్‌గా నియమితులైన షాద్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒబెదలా కొత్వాల్ గురువారం హైదరాబాద్‌లోని హజ్ భవన్‌లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కొత్తూర్ మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్ బొకె అందజేసి శాలువాతో సత్కా రించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.... ఒబేదుల్లా కొత్వాల్ లాంటి నిఖార్సైన నాయకుడికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయమన్నారు. మైనార్టీల అభివృది ద్కి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మైనార్టీల పక్షపాతి అని, మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో కలిసి శక్తివంచన లేకుండా కృషి చేస్తాన్నారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇసుక రవాణా చేసినా నిల్వ ఉంచిన కఠిన చర్యలు : ఎస్సై



ఇసుక డంప్‌ను సీజ్ చేసిన పోలీసులు

**కుల్కచర్ల; మార్చ్07 ;ప్రభాతవార్త;** అక్రమంగా ఇసుక తరలించినా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అన్వేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరిం చారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అనంతసాగర్ గ్రామంలో నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను ఆర్ఐతో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామంలో భారీగా ఉసుక డంప్‌ను నిల్వ ఉంచారని కుల్కచర్ల ఎమ్మార్వోకు సమాచారం రాగా ఆర్ఐతో కలిసి డంప్ స్థలంలోనే సీజ్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా, నిల్వ చట్టరిత్యా నేరమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన విద్యార్థులు డిబార్

### జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్

**కుల్కచర్ల; మార్చి 7 ;ప్రభాతవార్త;** కుల్కచర్ల మండల కేంద్రంలోని రెండు ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న 9మంది విద్యార్థులను డిబార్ చేసినట్టు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలను వారు తనిఖీ చేశారు. తనిఖీలలో బాగంగా 9మ ంది విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేస్తున్నారని వారిని డిబార్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ కోర్సులలో 5124మంది విద్యార్థులకు గాను 5016మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులలో 1273మంది విద్యార్థులకు గాను1228మంది విద్యార్థులు హజరయ్యారని ఆయన తెలిపారు.

# కరెంట్ కోతలు వినబడ్డోదు..!

### నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి
### విద్యార్థులకు పరీక్షల కాలం అప్రమత్తంగా ఉండాలి
### ఎమ్మెల్యే విద్యుత్ అధికారులకు సూచన

**నందిగామ, మార్చి 7, ప్రభాతవార్త :** ముందే వేసవి కాలం అందులో విద్యార్థులకు పరీక్షల సమయం చీటికిమాటికి విద్యుత్ కోతలు ఉండకుండా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తం కావాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గురువారం నందిగామ ఐడిఏ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ ను సందర్శించి విద్యుత్ శాఖ అదికారులతో చర్చించారు. వేసవిలో గ్రామాలలో వ్యవసాయ సాగునీటికి తాగునీటికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలన్నారు. విద్యార్థులకు పరీక్షల సమయాన్ని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు తలెత్తకుండా విదు య్త్ సిబ్బంది సహకరించాలని కోరారు. రైతులకు గృహ వినియోగదారులకు కొత్త కరెంట్ కలెక్షన్ల విషయంలో ఎటువంటి కాలయా పణ లేకుండా వెంటనే అందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ అధికారులు ఎస్సీ గోపయ్య డిఈ యాదయ్య ఏడీ రవీందర్ మాధవరావు



నందిగామ ఐడిఏ పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఆయా మండలాలల ఏఈలు ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి కొమ్ము కృష్ణ దేపల్లె కుమార గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరసింహులు కాంగ్రెస్ నాయ కులు పసుల బుచ్చయ్య ప్రజాప్రతినిదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

**షాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పారీ ్ట గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ షాబాద్ మం డల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీలో కష్టపడిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని, చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినట్లు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**షాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వెల్స్పన్ ఫౌండేషన్ డైరెక్టర్ నీతిజోషి అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల పరిధి లోని హైతాబాద్ గ్రామంలో వెల్ స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో మహి ళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. నేటి సమాజంలో మహిళలు పురు షులతో సమానంగా అన్ని రంగాల్లో విజయం సాధించి ప్రతిభను చాటుతు న్నారన్నారు. ప్రతి మహిళ చదువుకోవాలన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, ఇల్లాలు చదువుకుంటే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందన్నారు. కుటుంబ నిర్మాణం లో, సమాజంలో, దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. ఈకార్యక్రమంలో వెల్స్పన్ పౌండేషన్ వారు ఏకె. జోషి, దేవి, శారధ, ఆదిశేషమ్మ, సురేఖ, భద్రయ్య, మహిళలు ఉన్నారు.

## చేవెళ్ల కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి

**చేవెళ్ల, మార్చి 7 ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం పురస్కరించుకుని చేవెళ్ల కోర్టు ఆవరణలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి, జూనియర్ కోర్ట్ న్యాయమూర్తి కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ...నేటి తరంలో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, ఇంకా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు గౌరవించ బడినచోట సుఖ సంతోషాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివా స్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, సీనియర్ న్యాయవాదులు పాండు రంగారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మహేష్‌గౌడ్, నాగిరెడ్డి, జైపాల్, జనార్ధన్, గీత, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**బొంరాస్‌పేట్, మార్చి7, ప్రభాతవార్త :** మార్చి 8వ తేది గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని విద్యావ నరుల కేంద్రం అవరణలో ఎంఈఓ రాంరెడ్డి అధ్వర్యంలో ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళాలకు అన్నిరంగాల్లో తగినప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యమ్రంలో ఎఈఓ తిప్పేస్వామీ, క్లస్టర్ హెచ్ఎంలు హరిలాల్, శ్రీహరిరెడ్డి, ఉపాధ్యాయులు టీవివి నాయకులు రవీందర్‌గౌడ్, పిఆర్‌టీయు అనిల్‌కుమార్, యుటీఎఫ్ అధ్యక్షులు గౌరారం గోపాల్, తపస్ నాయకులు బకారం చంద్రశేఖర్, శ్రీప్రియ, భూదేవి, విజయలక్ష్మి, మహిళ ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిశీలించిన డిఎస్‌పి

**బొంరాస్‌పేట్, మార్చి7, ప్రభాతవార్త :** పరిగి డిఎస్‌పి కరుణసాగర్‌రెడ్డి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్ గురువారం పరిశీలించారు. అయన వెంట నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొడంగల్ సిఐగా శ్రీధర్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మెట్లకుంట గ్రామంలో ఉన్న శివాలయంకు సంబంధించిన విష యంలో భూ వివాదం కోర్టులో ఉండడం వలన ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి ఎలాంటి సమస్యలను సృష్టించకుండా సమరస్యంగా ఉండాలని రెండు వర్గాలకు చెందిన వారికి నచ్చచెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ ఎస్ఐ రహూఫ్, సిబ్బంది బాలుగౌడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం



**తలకొండపల్లి, మార్చి7, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని వెల్జాల గ్రామంలోని వేదాద్రి గుట్టపై వెలిసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ప్రణతి రామచ్రద్రారెడ్డి పద్మావతమ్మ యాదగిరి నరసింహ చార్యుల దంపతులచే వేద మంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ నిర్మల శ్రీశైలం గౌడ్ ఎంపి టిసిలు అంబాజీ హాజరయ్యారు. మూడు రోజులనుంచి అన్నదానాన్ని శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు లక్ష్మీశ్రీనివాస్ రెడ్డి దోకూరి సునీత ప్రభాకర్‌రెడ్డి దంపతులు నిర్వహించారు. కొసిరెడ్డి శేఖర్‌రెడ్డి నిర్మల దంపతులు తులం బంగారంతో పుస్తెల గొలుసు యజ్ఞోపవితము తయారు చేసి అందజేశారు. శ్రీనివాస్ యాదవ్ వేదాద్రి అభివృద్ధి కోసం ఒక లక్షా116 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెంద్ర వెంకటరెడ్డి పొద్దుటూరి అశోక్‌బాబు బోయ నరసింహ ఎన్నో వెంకటరెడ్డి అయిల్ నరేందర్ గౌడ్ కృష్ణయ్యగౌడ్ విష్ణువర్ధన్ వివిధ గ్రామాల భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**కేశంపేట, మార్చి 7,ప్రభాతవార్త:** కేశంపేట మండలపరిధిలోని బొదునంపల్లి గ్రామానికి చెందిన దయ్యాల పెంటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డి 5000 రూపాయలను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ 5000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నీలపాండు ఎదిరే బీరప్ప ఆంజనేయులు గౌడ్ చాకలి బాల్‌రాజ్ బాలకిష్ట నర్సింలు వెంకటయ్య మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం చూద్దాం రారండి

**కేశంపేట, మార్చి 7,ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని ధవళగిరి గుట్టపై వెలసిన శ్రీగోవింద మాంబా సమేత శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వా మి కళ్యాణం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున మండల పరిధిలోని విశ్వబ్రాహ్మణులు యువకులు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు భోజన తాంబూ లాలను స్వీకరించి ఆ స్వామి కృపకు పాత్రులు కావాలని వీరబ్రహ్మేంద్ర స్వామి కేశంపేట దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

## అలంకణకు తరలిన ఆభరణాలు



**కేశంపేట, మార్చి 7,ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీ మహాలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల (మహ శివరాత్రి) సందర్భంగా స్వామివారి ఆభరణాలను గురువారం కాకునూరు గ్రామం లో పురువీధుల గుండా బ్యాండ్ మేళాలతో తప్పెట తాళాలతో ఊరేగించి మహాలిం గేశ్వరస్వామి ఆలయం వద్దకు స్వామి వారి యొక్క ఆభరణాలను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చిన్నారులు మహిళలు దేవస్థాన కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్




**బషీరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్ రావు కలిసి గురువారం బషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న ధరణి ఫైల్‌లను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేయా లని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్‌ను ఆదేశించారు.

## ముసాయిదా అంచనా బడ్జెట్ సమావేశం

**మేడ్చల్, మార్చి 7. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాధారణ ముసాయిదా అంచనా బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు 2024=25 వ ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్ రూ 2255.90 లక్షల ఆదాయం, రూ.2228.90 లక్షల వ్యయంగా మున్సిపల్ అభివృద్ధి నిమిత్తం ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

### మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆగడాలు ఎండగడతాం
### వజ్రేష్ యాదవ్, నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్

మేడ్చల్, మార్చి 7. ప్రభాతవార్త : ఈ నెల 9వ తేదీన జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను జయప్రదం చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 44వ జాతీయ రహదారి పక్కన 9న సీఎం సభ నిర్వహించనున్న సందర్భంగా గురువారం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నియోజకవర్గ ప్రజల, పార్టీ కార్యకర్తల ఆశీర్వాదం తీసుకోవడం కోసం ఈ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండ వివిద అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. 9వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి వంద రోజులు కూడ కాక ముందే రాష్ట్ర ప్రభుత్వంపై అభాండాలు వేస్తూ బిఆర్ఎస్ నేతలు కాలం గడుపుకుంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేశారని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన పథకాలతో ప్రజలు సంతోషంతో ఉన్నారని, దీంతో బిఆర్ఎస్ నేతలకు మింగుడు పడక లేనిపోని ఆరోపనలు చేస్తున్నారన్నారు. కబ్జాకోరు ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఎవరు నమ్మే స్థితిలో లేరని, ఆయన కాంగ్రెస్‌లోకి రావాలని చూస్తున్నా అధిష్టానం తీసుకునే పరిస్థితి లేదని, తాము కూడ ఒప్పుకునేది లేదని ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సత్యానారాయణ, మైపాల్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, ఈశ్వర్, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి, అశోక్, శంకర్, బిపిటి రాజు, ఎంపిటిసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసిపి నరేందర్

## అన్నదానం మహాగొప్పది

**కీసర, మార్చి7, ప్రభాతవార్త:** అన్నదానం మహాగొప్పదని ఐటి సెల్ ఏసిపి నరేందర్ అన్నారు. గురువారం కీసరగుట్ట మహశివరాత్రి బ్రహ్మోత్సవాల సంగర్భంగా శ్రీ రామలింగేశ్వరస్వామి మున్నూ రు కాపు సంఘం ఆద్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తరపున బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తులకు అన్నదానం చేయడం గొప్ప విషయమన్నారు. గత పది సంవత్సరాలుగా సంఘం తరపున అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్, సిఐ వెంకట య్య, ముఖ్య కార్యదర్శి చెంది శ్రీనివాస్ పటేల్, కోశాధికారి పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, నాయకులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, లక్కాకుల సురేష్ పటేల్, మల్యాల రమేష్ పటేల్, తోట నరేష్ పటేల్, చేవూరి సుధాకర్ పటేల్, అప్పల మహేందర్ పటేల్, గండ కమలాకర్ పటేల్, రమేష్ పటేల్, రాంశెట్టి వెంకటేష్ పటేల్, అనుమాల నవీన్ పటేల్, గంధం వెంకటేష్ పటేల్, అయ్యగారి రాజలింగం పటేల్, నాని పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించండి

**కీసర, మార్చి7, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాల యంలో సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాంపల్లి నాలా క్లీనింగ్ చేయుటకు పట్టణ ప్రగతి నిధుల ద్వారా 10 లక్షలు, రాంపల్లి హిందూ గ్రేవ్ యార్డ్ నందు మిగిలిన పనులకు పట్టణ ప్రగతి నిధులను 15 లక్షలు, వీధి దీపాల నిర్వహణ, ఎలక్ట్రికల్ బిల్లులు చెల్లించుటకు 1 కోటి 98 లక్షలు రూపాయలకు తీర్మాణం ఆమోదించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కమీషనర్ రాజేందర్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటి ఇంజనీర్ రఘు సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా చూడండి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మార్చి 7, (ప్రభాతవార్త) :** వేసవి కాలంలో రైతు లకు, గృహ అవసరాలకు విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యుత్ అధికారులకు సూచించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని విద్యుత్ అధికారులతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ... రాబోయే వేసవి కాలంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరా యం లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల పరీక్షల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరాయంగా సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులకు, గృహ వినియోగదారులకు కొత్త కరెంటు కనెక్షన్ల విషయంలో ఎటువంటి కాలయాపన లేకుండా వెంటనే అందించాలన్నారు. వివిధ మండలాలలో ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాం త్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ గోపయ్య, డీఈ యాదయ్య, ఏడీ రవీందర్, మాధవరావు, వివిధ మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ కొత్వాల్‌ను సన్మానించిన ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్, మార్చి 7, (ప్రభాతవార్త) :** ఉమ్మడి పాలమూరు ముద్దు బిడ్డ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒబేదుల్లా కొత్వాల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ పదవీని కట్టపెట్టడం చాలా సంతోషంగా ఉందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి.ఇబ్రహీం ఆనందం వ్యక్తం చేశారు. ఓబేదుల్లా కొత్వాల్‌కు మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ పదవీ రావడంతో గురువారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదిత రులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌లోని నాంపల్లి హజ్ హౌస్‌లో ఆయనను కలుసుకొని శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మైనార్టీల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా నాయకులైనా కొత్వాల్‌కు కార్పోరేషన్ పదవీ ఇవ్వడం చాలా గొప్పవిషయమని ఆయన కొనియాడారు. మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఓబేదుల్లా కొత్వాల్‌ను సన్మానించిన వారిలో షాద్‌నగర్ సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

## గుండ్లపోచంపల్లిలో సీఎం సభా స్థలిని సందర్శించిన జాయింట్ సిపి జోయల్ డేవిస్

**మేడ్చల్, మార్చి 7. ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్న సమావేశ స్థలాన్ని సైబరాబాద్ జాయింట్ సిపి జోయల్ డేవిస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, రాష్ట్ర పార్టీ నాయకుడు ప్రభాకర్ గౌడ్‌తో కలిసి సమావేశ స్థలాన్ని పరిశీలించారు. సమావేశం సమయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండ చూసుకో వాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారుల కు, పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి లితికా పంత్, మేడ్చల్ సిఐ సత్యానారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

## -ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూర్, మార్చి 7ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విసృత స్దాయి కార్యకర్తల సమావేశం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అధ్య క్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు, పరిగి ఎమ్మె ల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీ మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీ ర్‌రెడ్డిలు హజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా సత్తా చాటాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి సమిష్టిగా అభ్యర్ది విజయానికి పనిచేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. అలాగే రానున్న స్దానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అత్యధిక స్దానాలను గెలుపొందే విధంగా నేను బాధ్యత తీసుకుంటానన్నారు. దీనికి తోడు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ మన తాండూర్ నియోజకవర్గం ఇచ్చే బాధ్యత నాయకులు, కార్యకర్తలుగా మీరు తీసుకోవా లని అన్నారు. కాంగ్రేస్ పార్టీలో వర్గపోరు అంటూ కొంత మంది అనవసరమైన అసత్య ప్రచారాలకు తెరలేపారని, కానీ కాంగ్రేస్ పార్టీలో వర్గపోరు లేదని కొట్టిపారేశారు. కాంగ్రేస్ పార్టీ జాతీయ పార్టీ అంటూ ఎవరి ప్రాధాన్యత వారికి ఉంటుందన్నారు. అభివృద్దే లక్ష్యంగా కాంగ్రేస్ పార్టీ నినాదంతో రానున్న రోజుల్లో ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో తాండూర్‌ను అభివృద్ది పథంలో అగ్రస్దానంలో నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు సమిష్టి గా కృషి చేస్తు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు, సోసైటి చైరే మ్‌న్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, యూత్ కాంగ్రేస్, ఎన్ఎస్ యుఐ, మహిళా కాంగ్రేస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పురాతన శివాలయంలో శివపార్వతుల కళ్యాణం

**ఆమనగల్లు, మార్చి07, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని శివాలయం కాలనీ పురాతన శివాలయంలో శుక్రవారం రాత్రి 7గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తు న్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5గంటలకు రుద్రాభిషేకము, హోమం, అర్చనలు, రాత్రి 7గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12గంటల తరువాత లింగోద్భవ అభిషేక అర్చనలు ఉంటాయని ఆలయ పూజారులు చెరుకు శివకుమార్, చెరుకు అక్షయ్‌కుమార్‌లు తెలిపారు. కాగా మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రతి ఏడాది భక్తులు పెద్ద సంఖ్యలో పురాతన శివాలయానికి చేరుకుని శివలింగాన్ని దర్శించుకుని ఉపవాస దీక్షలు విరమించి మొక్కులు తీర్చుకుంటారు. భక్తుల రాకను పురస్కరించుకుని ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.






















## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: దివ్యారెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 7, ప్రభాతవార్త:** మహిళలు పురుషలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని హైకోర్టు న్యాయవాది కీర్తిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్స వం నిర్వహించారు. హైకోర్టు న్యాయవాధి కీర్తిరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు ప్రతి రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమర్థవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. కళాశాల డైరక్టర్ కొమ్మూరి దివ్యారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండటం ద్వారా కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కళాశాల సీఈఓ అమృతవర్షిని కోశాధికారిణి డాక్టర్ సాయిప్రియాంకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## శంషాబాద్ ఆర్‌జిఐఏ ట్రాఫిక్ ఏసిపిగా నాగభూషణం

**శంషాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** శంషాబాద్ ట్రాఫిక్ విభాగం ఏసిపిగా నాగభూషణం గురు వారం బాధ్యతలు స్వీకరించారు. సూ ర్యాపేట జిల్లానుంచి బదిలీపై వచ్చిన నాగభూషణం శంషాబాద్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరిం చారు. స్థా నిక ట్రాఫిక్ పోలీస్ అధికారు లు సిబ్బంది ఆయనక స్వాగతం పలికారు. ఇక్క పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి బదిలీపై వెళ్లారు.






## మేడ్చల్ బస్ డిపోలో మహిళా దినోత్సవం

**మేడ్చల్, మార్చి 7, ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని బస్ డిపోలో గురు వారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా బస్ డిపో పరిధిలో అత్యధిక ఆదాయం తెచ్చిన కండక్టర్లు కవిత, సైదమ్మ, అనితలను శాలువాతో సత్కరించి ప్రసం సా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా డిపోలో అటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సి పల్ సుమంగల, డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, డిపో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## శంషాబాద్ సిఐ నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**శంషాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** శంషాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నరేందర్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నీరటి రాజుము దిరాజ్ దిద్వాల శ్రీనివాస్ సురేందర్‌రెడ్డికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సీని యర్ నాయకులు కొడావత్ రవీందర్‌నాయక్, రాము నాయక్ మోహ న్ నాయక్ నీరటి శేఖర్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై తోడుపల్లివద్ద అక్రమంగా వెలుస్తున్న డబ్బాలను తొలగించండి



**శంషాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లి కిషన్‌గూడా వద్ద రోడ్డుకు ఇరువైపులా వెలుస్తున్న అక్రమ వ్యాపార సముదాయాలను వెంటను తొలగించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ పరమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఓవైపు జాతీయ రహదారి విస్తరణ పనులు నడుస్తుండగా మరోవైపు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేస్తున్న డబ్బాలకారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిషన్‌గూడలోని టోల్‌ప్లాజా దగ్గర నుంచి తొండుపల్లి బ్రిడ్జి వరకు రోడ్డుకు ఇరువైపులా భారీ సంఖ్యలో డబ్బాలనుఏర్పాటు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పరమేష్ గౌడ్ అగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకో వాలని, తీసుకోని పక్షంలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తామని పరమేష్ గౌడ్ హెచ్చరించారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

**శంషాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిఎంర్ వరలక్ష్మి ఫౌండేషన్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల మామిడిపల్లిలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 నుంచి 16 సంవత్సరాల వయస్సుగల బాలికలకు రుతుక్రమ ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిరీష్ రాఘవేంద్ర విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ వయస్సులో ఉన్నవారిలో బుతూ ఆరోగ్యం మరియు పరిశుభ్రత అలాగే సంస్థిత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కౌమార బాలికల రుతుక్రమ ఆరోగ్యం వ్యక్తి గత పరిశుభ్రత మరియు పోషకాహారాన్ని ప్రోత్సహించడంలో ఫౌండేషన్ యొక్క అంకిత భావాన్ని ప్రదర్శించే మెన్‌స్ట్రుపీడియా కామిక్ ది ఎసెన్షియల్ యుక్త వయస్సు గైడ్‌ఫర్ ఎవ్రీ గర్ల్‌తో పాలు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పౌషకాహార కిట్‌లను వారికి అందజేవారు. అనంతరం ఉపాధ్యాయులను జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు సత్కరించారు.



## మదనపల్లి శివాలయం విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** శంషాబాద్ మండల పరిధిలోని మద నపల్లి గ్రామంలో ఆలయ ధర్మకర్త పండాల లత ఆంజనేయలు గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. గురువారం శ్రీవిద్యారణ్య భారతిస్వా మీకి కరకమలములచే శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహా పూర్ణాహుతి కుంబాభిషేకం మల్లికార్జున స్వామి మహాగణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జీవధ్వజ శిఖర ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పాల్గొ న్నారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఆలయ పెద్దలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నీరటి తన్వి రాజుముదిరాజ్ బండలపార్టీ అధ్యక్షుడు పొడిగట్టి చంద్రారెడ్డి గ్రామ సర్పంచ్ తుల్జా ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ వైస్ చైర్మన్ నీలం మోహన్ నాయక్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ జెడ్పిటిసిలు



**మొయినాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలానికి చెందిన మాజీ జడ్పిటిసిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నగరంలోని సునీతా మహేందర్‌రెడ్డి సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేనా బీమ్ భరత్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన కంజార్ల భాస్కర్ అజీజ్ నగర్ గ్రామానికి చెందిన చంద్రలింగం మాజీ ఎంపిటిసి మోహన్ గౌడ్ నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారందరికీ సునీతా మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మిలి మాణయ్య, పిఏసిఎస్ చైర్మన్ చంద్రరెడ్డి సీనియర్ నాయకులు డి మహేందర్‌రెడ్డి ఎక్స్ సర్పంచ్ మనోజ్ కుమార్, సద్గుణ చారి సంజీవరెడ్డి వెంకట్‌రెడ్డి మాజీ సర్పంచ్ మలేష్ ఎంపిటిసిలు రాంరెడ్డి జాల్లా జనరల్ సెక్రెటరీ జంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ మండల షిషర్మెన్ అధ్యక్షుడు టి బిక్షపతి మల్లేష్ రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు చేవెళ్ల కాంసెన్సీ పిశ్రీనివాస్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దమంగళారం అనంతరెడ్డి సంజీవ దిలీప్ హిమాయత్ నగర్ దాసు సంఘం రాజు రమేష్ ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలరాజ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### ఆలయంలో ఏర్పాట్లు పూర్తి.. నేడు శివపార్వతుల కళ్యాణం

### ఈ నెల 9న రాత్రి 10 గంటలకు దోపోత్సవం

**చేవెళ్ల,మార్చి 7 ప్రభాతవార్త :** భక్తుల కోరిన కోర్కెలను తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా వెలగొందుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. నేటి నుంచి జాతర ప్రారంభం కానుంది. ఇందుకోసం ఆలయ అర్చకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్స వాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఆలయం వద్ద వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నారు. ఆలయం,కమాన్, శివపార్వతుల విగ్రహాలకు రంగులు వేయించారు. పార్కింగ్,క్యూలైన్‌లు, బారికేడ్లు,తాగునీరు తదితర వసతుల ఏర్పాటుపై దృష్టి సారించారు. అలాగే కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం

**ఘట్‌కేసర్, మార్చి 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ 46వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రహదారి డివైడర్‌పై బలరా ముని చిత్రపటానికి పూలదండ వేసి కొబ్బరికాయలు కొట్టి పూజ చేశారు. ఈసందర్భంగా రైతు ప్రతినిధులు కాషాయం జెండా ఎగు రవేసి నినాదాలు చేశారు. 1978 సంవత్సరంలో దత్తోపంత్‌జీ థింగ్డి భారతీయ కిసాన్ సంఘ్‌ను స్థాపించి భారత దేశ రైతుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశారని గుర్తు చేశారు. మేడ్చల్ జిల్లా కిసాన్ సంఘ్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు , కార్యదర్శి బి.మల్లారెడ్డి, కార్యవర్గసభ్యులు కె.సురేందర్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, నాయకులు కంభం లక్ష్మారెడ్డి, కొంతం నర్సింహ్మారెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**మాడ్గుల, మార్చి 7,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో కొల్కులపల్లి, ఆర్కపల్లి, అవురుపల్లి,మాడ్గుల గ్రామాలలో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘ నంగా ప్రారంభమయ్యాయి.మండలంలోని కొల్కులపల్లి రామలింగేశ్వర ఆలయంలో గురువారం ఉదయం నుండి ఎంపీటీసీ సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక హో మం కార్యక్రమంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.శుక్రవారం ఆల యంలో ప్రత్యేకంగా శివపార్వతులు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయంలో నిర్వహించే కళ్యాణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నాలని పిలుపునిచారు.



**అవురుపల్లిలో...** మండలంలోని అవురుపల్లిలోని నాగులగుట్టలో మహాశి వరా త్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలను భాగంగా గురువారం గణపతిపూజ, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహ పూజ.రుద్రాభిషేకం నిర్వహించారు.అనంతరం దేవతా మూ ర్తుల ఊరేగింపుగా నల్లవారిపల్లి నుండి నాగులగుట్ట చేరుకున్నారు. స్వామివారి దర్శనానంతరం ఒగ్గు కళాకారులతో భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఒగ్గుకథ చేపించారు ఆలయ ధర్మకర్త మారుపాకుల దేవుని రాములు,వెంకటయ్యలు ఈ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు మరో రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.భక్తులకు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ సింగిల్ విండో డైరెక్టర్, నిర్వకులు వెంకటయ్య తెలిపారు

## స్త్రీ ఒక మహోన్నత శక్తిస్వరూపిణి

### అన్నిరంగాల్లో రాణిస్తున్న నేటి మహిళలు .. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహిళలు

**నందిగామ, మార్చి 7, ప్రభాతవార్త :** నందిగామ మండలకేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళా ప్రజాప్రతినిధులు శుభాకాం క్షలు తెలిపారు. నందిగామ ఎంపిపి ఎం ప్రియాంక, వైస్ ఎంపిపి ఎం మంజుల, కేశంపేట జడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల నందిగామ మాజీ సర్పంచ్ వంగిపురం నీలమ్మ వెంకటమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రంజనీతలు మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**కొత్తూర్, మార్చి 7, ప్రభాతవార్త :** రైతులు పశువులకుగా విధిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ స్ఫూర్తి అన్నారు. గురువారం కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో సుమారు 300 పశు వులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈసం దర్భంగా డాక్టర్ స్ఫూర్తి మాట్లాడుతూ.... సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లేకుంటే గాలికుంటు వ్యాధి సోకి పశువులు మృతి చెందే ప్రమాదం ఉందన్నారు. రైతులు సరైన టైంలో పశువైద్యాధికారిని సంప్రదించి పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మల్లయ్య, కృష్ణ రవి, పద్మ, రైతులు తదితరులు ఉన్నారు.

## నిస్వార్థ సేవలకు చిరస్థాయి గుర్తింపు

### ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడు రాంమోహన్‌గుప్త

**ఆమనగల్లు, మార్చి07, ప్రభాతవార్త:** ఎటువంటి లాభాపేక్ష లేకుండా చేపట్టే సేవలకు సమాజంలో చిరస్థాయి గుర్తింపు లభించి చరిత్రలో నిలిచిపోతాయని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ ప్రతినిధి వీరబొమ్మ రాంమోహన్‌గుప్త అన్నారు. స్వచ్ఛంధ సంస్థలు నిర్వహించే ఉచిత సేవలు నిరుపేదలకు వరంలా మారుతాయని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చు కోవాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలోని జామా మసీదు సమీ పంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో ఉచితంగా మంచినీటి ట్యాంకును బహుకరించారు. తల్లిదండ్రులు వీరబొమ్మ నారాయణ, వీరబొమ్మ లింగమ్మ జ్ఞాపకార్థం సొంత నిధులు, లయన్స్‌క్లబ్ తోడ్పా టుతో ట్యాంకును బహుకరించారు. వేసవి నేపథ్యంలో విద్యార్థులు దాహార్తికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఆశయంతో ట్యాంకును అందజేసినట్లు రాంమోహన్‌గుప్త అన్నారు. కాగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాంమోహన్‌గుప్త పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు మంచినీటి ట్యాంకును అందించారు. ఈమేరకు దాత రాంమోహన్‌గుప్తను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## భక్తులు సమన్వయంతో క్యూలైన్ పాటించి దర్శనం చేసుకోవాలి :చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి

**చేవెళ్ల,మార్చి 7 ప్రభాతవార్త :** మహా శివరాత్రి సందర్భంగా చేవెళ్ల మండలంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు కూడా సమన్వయంతో క్యూలైన్ పాటించి దర్శనం చేసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలు గకుండా పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాల్లో వాహనాలు పార్కింగ్ చేసి గుడి లోకి వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా జాతరకు వచ్చే భక్తులు దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## మహిళలకు విద్య, నైతిక మార్గదర్శకత్వం అవసరం

### -డాక్టర్ మునీర్ సుల్తానా

**వికారాబాద్,మార్చి 07, ప్రభాతవార్త:** తల్లిదండ్రుల నుండి విద్య, నైతిక మార్గదర్శకత్వం మహిళలకు నైతిక సలహాల పట్ల ఉత్తమ రక్షణను అందిస్తాయని వికారాబాద్ జిల్లా నుంచి మొదటి ముస్లిం మహిళ అయిన డాక్టరేట్ పొందిన డాక్టర్ మునీర్ సుల్తానా చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, తాను వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లోని టిబి శానిటోరియంలో రిటైర్డ్ హెల్త్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన దివంగత అబ్దుల్ వహీద్ కుమార్తెనని చెప్పారు. బెదిరింపులు, లైంగిక వేధింపులు, భావోద్వేగ దుర్వినియోగం, అత్యాచారం, అపహరణ, కిడ్నాప్, హత్య మొదలైన వాటితో సహా మహిళలపై నేరపూరిత హింస నుండి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళల హక్కులకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించాలని, వేధింపులు, ద్వేషపూరిత ప్రసంగాలు ఇతర హానికరమైన విషయాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై హింస, వేధింపులకు దూరంగా ఉండాలన్నారు. వి ూత్న పరిష్కారాలకు నాయకత్వం వహించడానికి లింగ సమానత్వానికి మద్దతు ఇచ్చే మహిళల అవసరాలను తీర్చే విజయాల సంభావ్యతను పెంచడానికి గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రక్షణను అందించాలని ప్రభత్వాన్ని విజ్ఞప్తి చేశారు.






















